ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 22.11.2024 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం హైదరాబాద్‌లోని శిల్పారామంలో 4వ లోక్ మంథన్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారు.
2. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారు.
4. పెర్త్ లోని ఆప్టస్ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదటి టెస్ట్ మ్యాచ్ కాసేపట్లో ప్రారంభం అవుతుంది.

---------------------

**REV. PREZ – HYDERABAD**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం హైదరాబాద్‌లోని శిల్పారామంలో 4వ లోక్ మంథన్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారు. దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో తొలిసారిగా అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవం జరుగుతోంది. ప్రజ్ఞ వాహిని నిర్వహించే ఈ లోక్ మంథన్‌లో దాదాపు 12 దేశాల నుండి కళాకారులు, సాంస్కృతిక ప్రతినిధులు మేధావులు పాల్గొంటారని భావిస్తున్నారు. వివిధ దేశాలకు చెందిన వివిధ వర్గాల

సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వం, నైపుణ్యాలను ప్రదర్శిస్తూ దాదాపు 100 సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నిన్న హైదరాబాద్‌లో కోటి దీపోత్సవం కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమగ్ర అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు కృషి చేయాలని ప్రజలను కోరారు. తెలుగు కళలు, సంస్కృతి, వారసత్వ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. దీపాలను వెలిగించడం ప్రాముఖ్యతను గురించి చెబుతూ ముర్ము దేశాన్ని చీకటి నుండి వెలుగులోకి, అజ్ఞానం నుండి జ్ఞానం వైపుకు మారాలని ప్రోత్సహించారు. దేశాన్ని నిరంతర అభివృద్ధి, సత్యం, సమ్మిళితం వైపు నడిపించే లక్ష్యంతో ముందుకెళ్లాలని రాష్ట్రపతి కోరారు. దేశ సమగ్రాభివృద్ధికి సమిష్టి కృషి, సాంస్కృతిక పరిరక్షణ అవసరమని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

**NSD**

--------------------------------

**PM GUYANA DIASPORA**

భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గయానాలో జార్జ్ టౌన్‌లోని నేషనల్ కల్చరల్ సెంటర్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా భారత్ వేగంగా సుస్థిరంగా ముందుకు వెళుతుందని మోదీ అన్నారు. 2014లో భారత్ 10వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, కేవలం 10 ఏళ్లలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. ప్రపంచంలో భారతీయ యువత దేశాన్ని మూడో అతిపెద్ద స్టార్టప్

ఎకోసిస్టమ్‌గా మార్చిందని, దేశ వృద్ధి స్ఫూర్తిదాయకంగా మాత్రమే కాకుండా అందరినీ కలుపుకుపోయిందని అన్నారు. దేశంలో పేదలకు సాధికారత కల్పించామని, 500 మిలియన్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచి, డిజిటల్ గుర్తింపు, మొబైల్‌లతో అనుసంధానించారని, దీంతో ప్రజలు నేరుగా వారి ఖాతాలలో నగదు సహాయం పొందుతున్నారని మోదీ అన్నారు. భారత్, గయానా మధ్య ఉన్న సారూప్యతలు స్నేహానికి బలమైన పునాదులుగా ఉన్నాయని, సంస్కృతి, వంటకాలు, క్రికెట్ ఈ  రెండు దేశాలను సన్నిహితం చేస్తున్నాయని అన్నారు. ప్రవాస భారతీయులు తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తున్నందుకు మోదీ వారిని ప్రశంసించారు. గయానాలోని భారతీయ ప్రవాసులు అనేక రంగాలలో ప్రతిభ చూపి, గయానా అభివృద్ధికి తోడ్పడ్డారని, భారతీయ సంస్కృతి, విలువలకు వారు ప్రతినిధులని అన్నారు.

గయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ ప్రసంగిస్తూ.. మోదీ భారతదేశానికి సాటిలేని గౌరవం తీసుకువచ్చారని అన్నారు. నేడు, అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు భారతదేశాన్ని ఆదర్శవంతమైన దేశంగా చూస్తున్నాయని, సాంకేతికత, పరిశోధన, అభివృద్ధి కోసం భారతదేశం నుంచి స్ఫూర్తి పొందాలని అన్నారు. నైజీరియా, బ్రెజిల్ గయానాలలో సుహృద్భావ పర్యటన ముగించుకుని నరేంద్ర మోడీ న్యూఢిల్లీకి బయలుదేరారు.

**NSD**

--------------------

**SHEKHAWAT YUVA PURASKAR**

2022 -23 సంవత్సరాలకు గాను ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని

కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారు. 82 మంది యువ కళాకారులను ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారంతో సత్కరించనున్నారు. సంగీత నాటక అకాడమీ 2006లో భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ పేరిట 40 ఏళ్ల వయస్సు లోపు యువ కళాకారుల కోసం అవార్డును ఏర్పాటు చేసింది. సంగీతం, నృత్యం, నాటకం, జానపద, తోలుబొమ్మలాట వంటి గిరిజన కళారూపాల రంగాలలో యువ కళాకారులను ప్రోత్సహించడం ఈ అవార్డు ముఖ్య ఉద్దేశం. అత్యుత్తమ యువ కళాకారులకు ప్రతి సంవత్సరం ఈ అవార్డును అందజేస్తారు. ఈ అవార్డు కింద 25 వేల రూపాయల నగదు, ఫలకం, దుశ్శాలువా బహుకరిస్తారు.

**NSD**

------------------------

**PRASAR BHARATI-OTT**

స్వచ్ఛమైన కుటుంబ వినోదం సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడడం మనందరి కర్తవ్యమని ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ అన్నారు. నేషనల్ బ్రాడ్‌కాస్టర్ ప్రసార భారతి OTT ప్లాట్‌ఫారమ్ 'వేవ్స్' ప్రారంభించిన తర్వాత సెహగల్ మాట్లాడుతూ... ప్రజలు వీక్షించే దూరదర్శన్ కార్యక్రమాల అన్ని ఆర్కైవల్ మెటీరియల్‌లను ఈ వేదికలో ప్రదర్శిస్తుందని తెలియజేశారు. దేశ చరిత్ర, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వంపై దృష్టి సారించే ప్రాంతీయ, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా వేవ్స్ లోకి తీసుకొచ్చామన్నారు.

ప్రసార భారతి సీఈవో గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ ప్రజలను చేరుకోవడమే OTT ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. జాతీయ ప్రసారకర్తగా,

ప్రసార భారతి OTT ప్రారంభంలో దాదాపు పన్నెండు భాషల్లో కార్యక్రమాలను అందజేస్తుందని, అన్ని మాండలికాలలో కార్యక్రమాలను చేర్చే యోచనతో ఉందని ద్వివేది పేర్కొన్నారు. భారతీయులందరికీ సంబంధించిన ఈ మాధ్యమం తమ మూలాలకు దూరమైనా తమ సంస్కృతితో ముడిపడి ఉండాలనుకునే వ్యక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం WAVES OTTలో 10,000 కంటే ఎక్కువ సినిమాలు, 40,000 నుండి 50,000 గంటల కంటెంట్ అందుబాటులో ఉంచుతారని తెలియజేశారు.

**NSD**

--------------------------

**CRICKET - IND VS AUS**

ఆస్ట్రేలియా - పెర్త్ లోని ఆప్టస్ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదటి టెస్ట్ మ్యాచ్ కాసేపట్లో ప్రారంభం అవుతుంది. ఈ సిరీస్ లో భారత్ ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడుతుంది. కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్టుకు దూరం కావడంతో, జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. బొటనవేలు గాయం కారణంగా బ్యాటర్ శుభ్‌మాన్ గిల్ కూడా మొదటి టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగే రెండో టెస్ట్ మ్యాచ్ లో రోహిత్ శర్మ జట్టుకు నాయకత్వం వహిస్తాడు.

**NSD**

----------------------------

**BJP- MEETING**

బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా నిన్న ఢిల్లీలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి

బీఎల్ సంతోష్, అరుణ్ సింగ్, తరుణ్ చుగ్, దుష్యయంత్ గౌతమ్, వినోద్ తావ్డే తదితరులు పాల్గొన్నారు.

**NSD**

-------------------------

**COAL MINES - E AUCTION**

తొమ్మిది బొగ్గు గనుల ఇ-వేలం నిన్న ప్రారంభమైంది. మొదటి రోజు, వాణిజ్య బొగ్గు గనుల 10వ రౌండ్ వేలానికి ఐదు బొగ్గు గనులు వేలం వేశారని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో ఒకటి పూర్తిగా అన్వేషించగా, మిగిలిన నాలుగు పాక్షికంగా అన్వేషించారు. ఈ ఐదు గనులకు సంబంధించిన మొత్తం భౌగోళిక నిల్వలు 2 వేల 630 మిలియన్ టన్నులకు మించి ఉన్నాయి. ఈ బొగ్గు గనుల ద్వారా వార్షికంగా ఒక వెయ్యి 106 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించవచ్చని, 16 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

------------------------

**SHUKLA :: HK MP-I 22.11.2024**

**PM GUYANA DIASPORA**

Prime Minister Narendra Modi has said that India's journey over the past decade has been one of scale, speed and sustainability. Addressing the Indian diaspora at the National Cultural Centre in Georgetown, Guyana, Mr Modi said, India will soon become the third largest economy of the world. He said, in 2014, India was the 10th largest economy and in just 10 years it has become the 5th largest economy. The Prime Minister said, the Indian youth have made the nation the third-largest startup ecosystem in the world. He said, India’s growth has not only been inspirational but also inclusive. Mr Modi said, India's digital public infrastructure is empowering the poor. He said, over 500 million bank accounts for the people have been

opened and connected with digital identity and mobiles, due to this, people receiving assistance directly in their accounts.

He said, the commonalities between India and Guyana provide a strong foundation for the friendship. He said, culture, cuisine and cricket connect India and Guyana deeply.

Mr Modi commended the Indian diaspora for preserving their culture and traditions. He invited them to visit their ancestral land. The Prime Minister said, the Indian diaspora in Guyana has made an impact across many sectors and contributed to Guyana's development. He said, the members of Indian diaspora are the Ambassadors of Indian culture and values.

Mr Modi said, he is deeply touched by the love and affection given to him since his arrival.

In his address, President of Guyana Irfaan Ali said, Mr Modi has brought a level of dignity and pride to India that is unmatched. He said, today, many developing countries and developed countries look to India for example, look to India for technology, look to India for research and development. Mr Ali said, it speaks volumes and about the transformation.

Mr Modi along with Mr Ali met with prominent Cricket personalities from the West Indies today in Georgetown. Talking of people to people ties, Mr Modi noted that Cricket binds India with the Caribbean like no other medium. He said, the sport has brought the nations closer and deepened the cultural linkages.

After completing a very warm and productive visit to Nigeria, Brazil and Guyana, Prime Minister Narendra Modi has left for New Delhi.

**ANUPAM MISHRA/MAIL/0550**

**SHUKLA MP-I**

**22.11.2024**

**SHEKHAWAT YUVA PURASKAR**

Union Minister of Culture and Tourism Gajendra Singh Shekhawat will confer the Ustad Bismillah Khan Yuva Puraskar for the years 2022 and 2023 at a function in New Delhi today. A total of 82 young artists will be honoured with the Ustad Bismillah Khan Yuva Puraskar. Sangeet Natak Akademi instituted the award in the name of Bharat Ratna Ustad Bismillah Khan for young performing arts practitioners up to the age of 40 years in 2006. The aim of this award is to encourage and motivate young artists in the fields of music, dance, drama, folk and tribal art forms, and other allied performing art forms of the country. The award is given annually to

outstanding young artists in the fields of music, dance, drama, folk and tribal arts, and puppetry in a special ceremony held in Delhi and also outside Delhi. The Yuva Puraskar carries a cash award of 25 thousand rupees, a plaque, and an angavastram.

**CB/ANAND/0523**

**SHUKLA MP-I**
**22.11.2024**
**COAL MINES - E AUCTION**

The e-auctions for nine coal mines commenced yesterday. According to the Union Coal Ministry, on the first day, five coal mines were put up for the 10th Round of the Commercial Coal Mine auction. Of these, one is a fully explored coal mine, while the remaining four are partially explored. The total geological reserves for these five mines exceed two thousand 630 million tonnes. The Ministry stated that once operational, these coal mines will generate annual revenue of over one thousand 106 crore rupees and create employment opportunities for more than 16 thousand people.

CB/DIPENDRA/0429

**SHUKLA MP-I 22.11.2024**
**PRASAR BHARATI-OTT**

Prasar Bharati Chairman Navneet Kumar Sehgal has said that it is our duty to make clean family entertainment reach all sections of society. Addressing the media after the launch of national broadcaster Prasar Bharati's OTT platform 'Waves,' Mr. Sehgal informed that the platform will feature all the archival material of Doordarshan programs that people have grown up watching. He also said that regional cultural programs focusing on the history and rich cultural heritage of the country have also been brought to the platform.

Prasar Bharati CEO Gaurav Dwivedi said that the idea behind launching the OTT platform was to reach the maximum audience. Mr. Dwivedi also mentioned that as a national broadcaster, Prasar Bharati's OTT will initially offer content in around twelve languages, with plans to include programs in all dialects. Mr. Dwivedi added that this medium, which is for all Indians, will be of immense use for people who have moved away from their roots but want to stay connected with their culture. He also

informed that more than 10,000 films and 40,000 to 50,000 hours of content will be made available on WAVES OTT as of now. Shiv Sagar, the director of Kakbhushundi Ramayana, a new original show that premiered on DD National and will also be available on WAVES OTT, joined the conference and shared his insights on how the epic series will captivate young viewers. He explained that more than 350 versions of the Ramayana from all over the world were researched to create Kakbhushundi Ramayana.

The producer, cast, and crew of Fauji 2.0, a modern adaptation of the iconic 1980s Shah Rukh Khan show Fauji, were also present at the conference. Speaking about the new project, actor Gauahar Khan said that Fauji 2.0 focuses on the lives of people who represent and protect India.

**CB/DURGESH/**0507

**SHUKLA MP-II 22.11.2024**

**CRICKET - IND VS AUS**

In Cricket, the opening Test match of the Border-Gavaskar Trophy between India and Australia is set to begin today at Optus Stadium in Perth. The match is scheduled to start at 7:50 AM Indian Standard Time. The Indian Men's Team will play five Test matches during the tour.

Indian captain Rohit Sharma will miss the first Test due to personal reasons, with Jasprit Bumrah stepping in as captain in his absence. Batter Shubman Gill will also miss the opening match due to a thumb injury. Rohit Sharma is expected to join the squad in Australia on Sunday and will lead the team in the second Test.

The upcoming Border-Gavaskar Trophy marks India's final assignment in the World Test Championship 2023-25 cycle. With five teams still in contention, India must beat Australia 4-nil or 5-nil in the series to secure a finals spot without depending on the results of other teams.

**MANIK/CB/NET/0435**

**SHUKLA :: HK MP-I 22.11.2024**

**REV. PREZ - HYDERABAD**

President Droupadi Murmu will be formally inaugurate the 4th Lok Manthan, at Shilparamam in Hyderabad this morning. The International Cultural Festival is being held for the first time in the southern states of the

country. Organised by Pragjna Vahini, the Lok Manthan is expected to witness participation of artists, cultural representatives, and intellectuals from about a dozen countries. About 100 cultural events and an exhibition are also being held, highlighting the culture, traditions, heritage and skills of different communities from different countries.

Yesterday, President Murmu graced the Koti Deepotsavam, Lighting One Crore Lights event in Hyderabad. Addressing a large gathering at the finction, she urged citizens to work towards holistic development and cultural preservation. President expressed her delight in participating in the event, celebrated for its deep roots in Telugu art, culture, and heritage. Emphasising on the significance of lighting lamps, President Murmu encouraged the nation to transition from darkness to light and ignorance to knowledge. The President urged the citizens to embrace resolutions aimed at guiding the country towards continuous development, truth, and inclusivity. The president also emphasized that the country's path to holistic development requires collective efforts and cultural preservation.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0545**

**SHUKLA** **MP-I**
**22.11.2024**
**BJP- MEETING**

BJP President Jagat Prakash Nadda has held a meeting with party's national general secretaries in New Delhi yesyterday. During the meeting party's General Secretary B L Santosh, Arun Singh, Tarun Chugh, Dushtyant Gautam and Vinod Tawde were present.

**CB/Anand/**0432